విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు బీజం వేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు పట్టు విడువక ఆయన 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేయడం వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, తద్వారా తెలుగువారి పట్టుదల ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. తొలుత జేసీ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్లో జాతీయ జెండా ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో అధికారులతో కలిసి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ బి.సత్యనారాయణ సింగ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ కె రాంబాబు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రవికుమార్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పిన్నింటి మహేష్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నజరానా తదితరులు పాల్గొన్నారు.

నేడు డయాలసిస్ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రం ప్రారంభిస్తున్నట్లు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి చెప్పారు. అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేయబడిన 6 పడకల ఉచిత డయాలసిస్ కేంద్రం మరియు నాబార్డ్ సహకారంతో నూతనంగా నిర్మించబడిన అవుట్ పేషెంట్ భవనం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని పాల్గొని ప్రారంభిస్తారని సామాజిక ఆరోగ్యకేంద్రం సుపరిడెంట్ జయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు కేంద్రీయ విద్యార్థులు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రతిష్టాత్మక జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కు మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయ చిన్నారులు ఎంపికయ్యారని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ తెలిపారు స్థానిక కేంద్రీయ విద్యాలయ లో బుధవారం విజేతలను ఆయన అభినందించారు. విశాఖపట్నం శ్రీ విజయనగర్ కేంద్రీయ విద్యాలయ 1 లో అక్టోబర్ 31వ తేదీన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాంతీయ స్థాయి పోటీలు జరిగాయి ఈ పోటీలలో పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు ఆర్ హర్షిత గౌడ్, పి రితిక లు సైన్స్ ఉపాధ్యాయిని కే సాహిత్య పర్యవేక్షణలో విద్యార్థుల్లో చరవాణి వాడకం తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుటకు పెరట్లో సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తుల పెంపకం అనే అంశంపై చేసిన ప్రాజెక్టును జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ కు ఎంపిక చేశారు. దీంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

వివాదాలకు కేంద్ర బిందువుగా...

వంతుల వారీగా సాగునీరు

భీమ నదిచానల్ ద్వారా వంతుల వారీగాసరఫరా అవుతున్న సాగునీరు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని భీమనది పంట కాల్వ ద్వారా వంతులు వారి సరఫరా నీరు దిగువ పొలాలకు ఎట్టకేలకు బుధవారం అయ్యంకిలోని దిగు పొలాలకు నీటి భారత శాఖ అధికారులు విడుదల చేశారు. అయ్యంకి గ్రామంలోని పలు రైతులు రాజులపాటి అమలేశ్వరరావు, కిలాడి శ్రీకాంత్, పామర్తి శేషుబాబు, రాజులపాటి సాంబశివరావు తదితర రైతులు తమ గోదు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచితంగా తీసుకున్న వంతులు వారీ సాగునీరు సరఫరా వాళ్ల ప్రాంతాలలో వివాదాలకు దారితీస్తోంది. నోరున్న వాడిదే రాజ్యం అన్న రీతిలో భూస్వాములు దిగువప్రాంతంలో గల సన్న చెన్న కారు రైతులకు నీరువెళ్ళనీయకుండా తమ పొలాలకు ముందుగా నీరు పెట్టుకుని తడుపుకోవటంతో ఆరైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇదే సంఘటన అయ్యంగి గ్రామంలో కూడా పునరావృతమైంది. ఆ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధికి సంబంధించిన పొలాలకు ముందుగా నీరు నింపుకున్న తర్వాతే దిగువ ప్రాంతాల పొలాలకు వదులుతామని స్పష్టంగా తేల్చి చెప్పడంతో పాటు తూముల గడ్డిలు వేయడంతోరైతులు దిక్కు దాతన స్థితిలో కొట్టుమిట్ట లాడుతున్నారు. అయ్యంకి అడ్డరోడ్డు నుంచి సత్రంలోపు గల దరిదాపు 100 ఎకరాలలోని పొలాలలో నీరు లేక బెట్టకొట్టినా అధికారులు సైతం ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారని వారు వాపోతున్నారు. ఈ విషయం నీటిపారుదల శాఖ అధికారులకు తెలిసిన ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో తలలు పట్టుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రైతులు విలేకరుల దృష్టికి తీసుకువెళ్లటంతో బుధవారం నాటికి సమస్య పరిష్కారమైంది. రైతుల మధ్య విభేదాలు రాకుండా ఉండాలంటే ప్రభుత్వం వంతులు వారీ పంపిణీ విధానంపై దృష్టి సారించి అందరికీ సకాలంలో సాగునీరు అంతే విధంగా చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు. కాగా పమిడిముక్కల, మొవ్వ, ఘంటసాల మండలాలలోని గరిదాపు 23 వేల ఎకరాల పంట భూములకు సాగునీరు అందించే భీమ నది ఛానల్ ద్వారా రెండు మూడు వారాల నుంచి వంతులు వారీగా సాగు నీరు విడుదల చేస్తున్నా దిగువ ప్రాంతాలకు చేరటం లేదంటే అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టమవుతోంది.

విద్యార్థులు నూరు శాతం హాజరవ్వాలి

డీఈఓ తాహెరా సుల్తానా

విశాలాంధ్ర-గుడివాడ : నూరు శాతం పిల్లలు ప్రతిరోజు హాజరై విధంగా పాఠశాల చర్యలు తీసుకోవాలని, హాజరైన పిల్లలందరూ జగనన్న గోరుముద్ద తీసుకునేలా చక్కటి ప్రణాళికను రూపొందించుకోవాలని, స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్మెంట్ సర్వేకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, నాడు-నేడు పనులను సత్వరంగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఖో-ఖో క్రీడలో విద్యార్థులకు యిస్తున్న శిక్షణను పరిశీలించారు. జూనియర్ నేషనల్ ఖో-ఖో జట్టుకు ఎంపికైన తిమోతిని అభినందించారు. అనంతరం గుడివాడ అర్బన్, రూరల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి ఐ. పద్మ రాణి, డిసిఇబి సెక్రెటరీ షేక్ జాన్ సాహెబ్, గుడివాడ మండల ఉప విద్యాశాఖ అధికారులు విజయ్, బాలాజీ, ఆప్ కాస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయితీ పరిధిలో దోమర నివారణకు పంచాయితీ అధికారులు, పాలకవర్గ సభ్యులు చర్యలు చేపట్టారు. చర్యల్లో భాగంగా గత వారం రోజుల నుండి ప్రత్యేక ఆటోపై పాగింగ్ మిషన్ ఏర్పాటు చేసి పంచాయితీ పరిధిలోని అన్నీ వార్డులలో పాగింగ్ చేపట్టగా బుధవారం 8,9 వార్డులతో పాటు బందలాయి చెరువులో పాగింగ్ నిర్వహించారు. ఈ పాగింగ్ పనులను ఆ యా ప్రాంతంలోని వార్డు సభ్యులు పరిశీలించగా కార్యదర్శి తోట శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

భవిష్యత్తు గ్యారెంటీ : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ బాధ్యత టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కే సాధ్యమని పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండలం పరిధిలోని కొర్లపాడు పంచాయతీ శివారు గ్రామమైన నారాయణపురం గ్రామంలో బుదవారం భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పెడన నియోజవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పంపిణీ చెస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కాగిత కృష్ణప్రసాద్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, పెడన నియోజక వర్గ ప్రజలకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ కాగిత కృష్ణ ప్రసాద్ ప్రతి ఇంటింటికి వెళ్లి మీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో బాండ్లను పూర్తి చేసి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మీ బాండ్ రూపంలో ఉన్నటువంటి హామీలను తప్పక నెరవేరుస్తారని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నరు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ ప్రెసిడెంట్ కూనపరెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బోర్ర కాశి ,గ్రామ సర్పంచులు అట్లూరి రమేష్ ,రేవు గోపాలకృష్ణ ,రేవు శ్రీనివాసరావు ,తాత రాజా, కూనసాని చిన్న, క్లస్టర్ సూరిబాబు, టిడిపి నాయకులు కాగిత బాలాజీ ,సింగంశెట్టి శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రశంసలు

విశాలాంధ్ర-కూచిపూడి : భారతదేశం లోని శాస్త్రీయ నృత్యాలలో నేటికీ నవ్యత చెడకుండా ప్రచారం సాగుతున్న కూచిపూడి నాట్యం అజరామ రమని పంజాబ్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఆర్కిటెక్ విద్యార్థులు కొనియాడారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) సారధ్యంలో పంజాబ్ రాష్ట్రంలోని గురునానక్ దేవ్ యూనివర్సిటీ,(అమ్రిస్టార్) విద్యార్థిని విద్యార్థులు టీం లీడర్లు జయేశ్ కుమార్ భాగవత్,డాక్టర్ గోపాల్ జోష్రీ, డాక్టర్ కిరణ్ సంధ్ నేతృత్వంలో స్టూడెంట్స్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో మూడు రోజులు చారిత్రక ప్రదేశాలు తొలగించడానికి విచ్చేశారు. రెండవ రోజైన బుధవారం కృష్ణా జిల్లాలోని కూచిపూడి నాట్యాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ద్వారా నాటి నేటి నాట్యాచార్యుల జీవిత సంగ్రహాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు భారతదేశంలో గల కళలను గూర్చి తెలుసుకొని కూచిపూడి నాట్య విశిష్టతను కొనియాడారు తొలి రోజు (మంగళవారం) విజయవాడలో చారిత్రాత్మక స్థలాలను పరిశీలించగామూడవ రోజైన గురువారం కలంకారి సందర్శించినట్లు విజయవాడ విద్యార్థులు వీరితోపాటు టీచింగ్ అసిస్టెంట్. డాక్టర్ వెంకట వేదాంత వెంకట దుర్గా భవాని, గ్రంథాలయ పాలకులు వై.వి.ఫణి కుమార్, కళా పీఠం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అపరాల విత్తనాలు సబ్సీడీపై అందజేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గంలోని రైతులకు సబ్సీడీపై మినుము, పెసర, పిల్లిపెసర విత్తనాలను సబ్సీడిపై అందచేయాలని బి.జె.పి కిసాన్ మోర్చ కౌలు రైతుల రాష్ట్ర కన్వీనర్ దివి నగరాయులు అన్నారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలోని 6 మండలాల్లో పంట పోలాలను నగరాయులు పరిశీలించి రైతులు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగునీరు అందక వరి సాగుకు అనేక కష్టాలు పడుతున్నట్లు నగరాయులు దృష్టికి తీసుకురాగా రెండవ పంట వేసుకునేందుకు రైతులకు మినుములు, పెసర, పిల్లిపెసర విత్తనాలను సబ్సీడికి అందచేయాలని నగరాయులు ప్రభుత్వాన్ని బుధవారం కోరారు.

అమరజీవి ఆశయాలు కాపాడుకుందాం : ఎంపీపీ వెలివెల

విశాలాంధ్ర-బంటుమిల్లి :- తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తు అమరులైన పొట్టి శ్రీరాముల ఆశయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగు వారిపై ఉందని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల చినబాబు అన్నారు. నవంబర్ 1వ తేది ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి వెలివెల చినబాబు అధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పిస్తూ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి వెలివెల చినబాబు మాట్లడుతూ మద్రాస్ రాష్ట్రంలో కలసి ఉన్న తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావలని 56 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు చరిత్ర సృష్టించారన్నారు .పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగా 1953 సం లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. పెద్ద మనుషుల ఒప్పందం ఫలితంగా తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో కలిపి 1956 నవంబర్ 1 వ తేదిన ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందన్నారు. అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 1 వ తేదిన జరుపుకోవడం ఆనవాయితీ అయిందన్నారు. ఇది అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగానికి జరిగిన మహా అపరాధంగా భావించాలన్నారు. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ తప్పును సరిదిద్ది ఎప్పటిలాగే నవంబర్ 1 వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుతూ పొట్టి శ్రీరాముల త్యాగానికి ఘన నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఒడిమె చిన్నరిబాబు, మలిశెట్టి రాజాబాబు, సాతులూరు సర్పంచి గొల్ల బాలస్వామి, రాజు, ఎంపిడిఓ కార్యాలయ పరిపాలనధికారి శర్మ ,ఎంఇఓ వెంకటేశ్వరరావు, ఇఓపిఆర్డీ కె త్రిపురసుందరి, సిబ్బంది నజీర్, కైలా పద్మరాజు, మాగంటి సరిత తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాల గ్రహీతలకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ: వృత్తిని, ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ సుదీర్ఘ కాలం జర్నలిస్టులుగా, రచనా వ్యాసంగంలోను రాణించిన వారు వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలు అందుకోవడం ఆనందించదగ్గ పరిణామమని రాష్ట్ర అధికార భాషా కమీషన్ చైర్మన్ పి.విజయ బాబు అన్నారు. వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్న ప్రముఖ జర్నలిస్టులు, రచయితలకు స్థానిక సి. ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ, దశాబ్దాల క్రిందట నుంచి పాత్రికేయ వృత్తిలో, రచనా వ్యాసాంగంలో లబ్ధప్రతిష్టులైన వారిని ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం గుర్తించి గౌరవించడం గొప్ప సాంప్రదాయంగా అభివర్ణించారు. రాష్ట్ర స్థాయి అవార్డుల సభ అనంతరం జర్నలిజం, రచనా వ్యాసాంగంలలో అవార్డులు పొందిన వారిని సి.ఆర్ మీడియా అకాడమీ సత్కరించడం ఆత్మీయ సమ్మేళనంగా భావించాలన్నారు. పాత్రికేయ కుటుంబానికి కొమ్మినేని శ్రీనివాసరావు తమ అకాడమీ వంతుగా చక్కటి ఆత్మీయతను పంచారని అన్నారు. సునిశితంగా, సున్నితంగా వ్యవహరించడం కొమ్మినేని వారి విశిష్టత అని ఆయన కొనియాడారు.

సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రతిభకు పట్టం కట్టడం ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం గొప్పతనమని అన్నారు. అనేక సందర్భాల్లో జర్నలిజం రంగంలో తమ తో కలిసి పనిచేసిన మిత్రులందరిని ఈ సందర్భంగా సత్కరించుకోవడం తమ బాధ్యత గా భావించానని, అందుకు అంగీకరించి విచ్చేసిన వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 46 ఏళ్ళతమ జర్నలిస్టు కెరీర్ లో తమతో కలిసి పనిచేసిన అనేక అంశాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మేడపాటి వెంకట్, నిమ్మరాజు చలపతి రావు "పెన్" జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు బడే ప్రభాకర రావు, గోవిందరాజు చక్రధర్, మహమ్మద్ ఖాదిర్ బాబు, నామిని సుబ్రహ్మణ్యం నాయుడు తల్లావఝుల శివాజీ, హనుమంత రెడ్డి,సీఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ వందన సమర్పణ చేశారు. అకాడమీ చైర్మన్ ఓఎస్డీ. ఎస్. శ్రీనివాస జీవన్, అకౌంట్స్ అధికారి ఎంఎస్ఎస్ మూర్తి, డీపీ ఓ ఎం. లోవ రాజు పలువురు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

జోసఫ్ కుటుంబానికి రావి పరామర్శ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక గుడ్ మన్ పేటకు చెందిన గద్దం జోసెఫ్ ప్రమాదవశాత్తు మరణించగా బుధవారం యువకుని మృతదేహానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గద్దం జోసఫ్ మృతదేహానికి వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము పూలమాలవేసి నివాళులర్పించారు. జోసఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా యిచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కాజలో కోదాటి గోపాలకృష్ణ 23వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామంలో బుధవారం కామ్రేడ్ కోదాటి గోపాలకృష్ణయ్య 23వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడైన బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఇంజనీరింగ్ అధికారి, పామర్రు నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు, నియోజకవర్గ సీపీఐ సమితి ప్రత్యేక ఆహ్వానితులు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అయిన కోదాటి నారాయణరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఆయన స్తూపం వద్ద చేనేత కార్మికులైన నందం జగదీష్,తోజండా ఆవిష్కరణ నిర్వహించగా చిరందాసు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళుల సభ్యులర్పించారు. ఈ కార్యక్రమంలో కాజసిపిఐశాఖ కార్యదర్శి నందం వెంకటేశ్వరరావు, సభ్యులు కోదాటికనకదుర్గారావు, నందం నరసింహారావు, కొర్నిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం మొవ్వమండలంలో ఘనంగా నిర్వహించారు. కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు నెమ్మాని శేష సాయి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణంగా గావించినపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనలోని అకుంఠిత దీక్షను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో తెలుగు తల్లి విగ్రహానికి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ ఎస్ వెంకటేశ్వరరావు, గ్రంథాలయ అధికారి వై వి.ఫణికుమార్, ఎంపిఏ విద్యార్థులు, పంజాబ్ గురు నానక్ దేవ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్ రావు, ఎకనామిక్స్ అధ్యాపకులు జి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్సుల వితరణ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మానవత స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో భూషణగుళ్ళకు చెందిన సూరపనేని రామకోటేశ్వ రరావు జ్ఞాపకార్థం కుమారుడు సూరపనేని రాజేంద్రప్రసాద్, బొమ్మలూరుకు చెందిన లింగం బుచ్చయ్య, లింగం బుజ్జిమాంబల జ్ఞాపకార్థము కుమారులు లింగం నాగభూషణం, లింగం జానకి రామ ప్రసాద్‌లు దాతలు బహుకరించిన రెండు ఫ్రీజర్ బాక్స్‌లను బుధవారం ప్రారంభించారు. తొలుత ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు చితప్రటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అవిరినేని నాగ దుర్గాప్రసాద్, కుందన దంపతుల కుమార్తె చిరంజీవి అవిర్నేని ఆర్నవి రెండవ పుట్టినరోజు సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడకు రూ. 25వేలు, బిఎస్ఎన్ఎల్ ప్రసాద్ రూ.10వేలు వితరణగా అందజేశారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు తర్ఫీదు

విశాలాంధ్ర-పమిడిముక్కల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమిడిముక్కల నందు రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గత వారం రోజులుగా తర్ఫీదు ఇస్తున్నట్లు క్యాంపు నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు వక్కలగడ్డ కేశవ నారాయణ తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్ 17 టీం విద్యార్థులకు హాకీ ఆటలో మెళకువలు లతో ప్రత్యేక శిక్షణను పి.డి.ఇ.వి.నారాయణ ఇచ్చారని,వీరు ఈనెల మూడవ తేదీ నుంచి ఐదవ తేది వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాకీ పోటీల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు తిరుమణి మురళి ఎస్.జి.ఎఫ్.సెక్రటరీ తోట అజయ్ కుమార్ దాసరి శ్రీనివాస రావు పాల్గొన్నారు.క్యాంపు నిర్వహణకు అనుమతిచ్చిన గుడివాడ డివైఇఓ ఐ.పద్మా రాణి కి జిల్లా క్రీడా కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబు కోసం నిరసనలు : చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు కోసం అనేక దీక్షలు గాని, నిరసనలు గాని చేసిన వ్యక్తి వర్ల కుమార్ రాజా అని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నియోజకవర్గ యాదవ సంఘం నాయకుడు గోగం రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ విషయం తెలిసినప్పటినుండి పామర్రు నియోజకవర్గం 5 మండలాలలో ప్రతిరోజు, ప్రతి మండలములో ఏదో ఒక గ్రామంలో రిలే దీక్ష కాని, అనేక నిరసనలు గాని చేసిన వ్యక్తి వర్ల కుమార్ రాజా అని అన్నారు. జిల్లాలోనే పార్టీ కోసం, చంద్రబాబు కోసం శ్రమించిన, బాధపడిన, నిరసనలు తెలిపిన ప్రధాన వ్యక్తిగా ఆయన ఉన్నారని అభివర్ణించారు.

విద్యార్థులకు రగ్గులు

విశాలాంధ్ర-గన్నవరం : చలికాలంలో సోషల్ వెల్ఫర్ హాస్టల్ విద్యార్థులకు రాబోయే చలికాలంలో రగ్గులు ప్రభుత్వం పంపిణీ చేయలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపుఎలిజా బెత్ రాణి కోరారు. బుధవారం హాస్టల్ విద్యార్థులు వివరాలు తెలుసుకొని నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు జగన్ మామయ్య మన అందరికీ ప్రభుత్వ పాటశాలలో నేడు నేడు పథకాలు,నూతనంగా ఎన్నో బిల్డింగులు నిర్మించారు అలాగే ఇంగ్లీష్ విద్య ప్రవేశ పెట్టి పెద పిల్లాలను కూడా ఉన్నత విద్యను అందించాలని ఈ నాలుగున్నర సంత్సరాలు చాలా అభివృద్ధి చేశారు అని అన్నారు.గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పేద విద్యార్థులకు ఈ నియోజకవర్గం లో చాలామందికి లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం చేశారని మిరు మరింత భాధ్యత గా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకావాలని ఆమె ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మహిళ సంఘం నాయుకులు ఈద పద్మ, కునపరెడ్డి రజినీ పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ : మహిళల చైతన్యంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని ఏపీ మహిళా సమాఖ్య విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. స్థానిక లూర్థునగర్‌లో గుణదల ఏరియా మహిళా సమాఖ్య ప్రథమ మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీహెచ్.అనిత అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ మహాసభలో దుర్గాంబ మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా, స్వేచ్ఛ, సమానత్వంకోసం, మహిళల జీవన స్థితిగతుల్లో మార్పు కోసం ఏపీ మహిళా సమాఖ్య పోరాడుతుందన్నారు. మహిళల సమస్యలపై కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే మద్య నిషేదం చేస్తానని హామి ఇచ్చిన సీఎం జగన్ కొత్త కొత్త బ్రాండ్‌లతో ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా గ్యాస్ సిలిండర్‌ను రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.5వేలు, దివ్యాంగులకు నెలకు 6వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 7వ తేది హనుమాన్ పేటలోని దాసరి భవన్‌లో మహిళా సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మహిళా నాయకులు తప్పక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, సీపీఐ గుణదల ఏరియా ఇన్‌చార్జ్ కొడాలి ఆనందరావు, 3వ డివిజన్ కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ వివరాలు:

అధ్యక్షురాలు ఎస్‌కే.బేగం, కార్యదర్శి చాట్రగడ్డ అనిత, సహాయ కార్యదర్శి ఈడ మాణిక్యం, ఉపాధ్యక్షురాలు తోట పద్మ, కోశాధికారి కోట్ల శిరీష,, కార్యవర్గ సభ్యులు గిలక ఆదిలక్ష్మి, మాదాల లూర్థుమేరి, సేలం ప్రశాంతి, గిలక పద్మ, దొడ్డాకుల రాధ ఉన్నారు.

అత్యవసర చికిత్సకు అదనపు సౌకర్యాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర చికిత్సకు అదనపు సౌకర్యాలు కల్పనలో భాగంగా కొత్తగా మరో 12 పడకల అత్యవసర చికిత్సా విభాగం(ఈఎండీ) అందుబాటులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.డీఎస్‌వీఎల్.నరసింహంతో కలిసి కలెక్టర్ బుధవారం నూతన అత్యవసర చికిత్సా విభాగాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జీజీహెచ్‌లో 16 పడకలతో రోగులకు అత్యవసర వైద్య సేవలు అందుతున్నాయని, నేడు మరో 12 పడకలతో విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆరోగ్యశ్రీ సేవల్లో విజయవాడ జీజీహెచ్ ప్రథమ స్థానంలో ఉందని, ఇందుకు సమర్థవంతులైన బృందం కృషి కారణమని పేర్కొన్నారు. సిద్దార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.కే.సుధాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.డీ.వెంకటేష్, ఈఎండీ ఇన్‌ఛార్జ్ డా.కేఏఎస్ నూరుల్లా పాల్గొన్నారు.

సజావుగా ఫస్ట్ లెవెల్ చెకింగ్, ప్రత్యేక సంక్షిప్త సవరణ

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్ జిల్లాలో ఈవీఎం, వీవీప్యాట్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్, ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియలు సజావుగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్స్ తనిఖీ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమదైన భాగస్వామ్యం అందిస్తున్నారని, ఎఫ్ఎల్‌సీ చివర్లో లోడ్ టెస్ట్, మాక్‌పోల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గత నెల 27న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శించినందున డిసెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. డిసెంబర్ 26 నాటికి వీటి పరిష్కారం పూర్తిచేసి 2024 జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రదర్శించనున్నట్లు వివరించారు. 100 శాతం స్వచ్ఛతతో దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా జిల్లాలో కృషిజరుగుతోందని చెప్పారు. డీఆర్‌వో నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితమే కరువు మండలాలుగా తిరువూరు, గంపలగూడెం

విశాలాంధ్ర-విజయవాడ(తిరువూరు) : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా తిరువూరు, గంపలగూడెం మండలాలను కరువు ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు తూము కృష్ణయ్య, తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కే.నాగూల్‌మీరా బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి 28వ తేదీ వరకు తిరువూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సంఘం నాయకులు తిరిగి పంటలను పరిశీలించారని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరి, పత్తి ,మిరప సాగు చేసి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరువూరు నాలుగు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని నాలుగు మండలాల సచివాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి విస్సన్నపేట, ఏ కొండూరు మండలాలను కూడా కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: వాతావరణ అనుకూల పరిస్థితుల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ తిరువూరు ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. విస్సన్నపేట మండలం తాతకుంట్ల, నరసాపురం, కలగర, లక్ష్మీపురం గ్రామాల్లో నష్టపోయిన పంటలను బుధవారం ఈ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ, నియోజకవర్గంలోని నాలుగు మండలాను కరవు మండలాలుగా గుర్తించాలని, 80శాతం మేర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులను ఆదుకునే దిశగా మరో పంటకు విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, మర్సకట్ల త్యాగరాజు, నాయకులు వి.రాములు, ఎన్.రాజేష్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బండి బయట పెడితే మాయం!

- నగరంలో నెల రోజుల్లోనే 30కి పైగా మోటారుసైకిళ్ల చోరీ
- ఇళ్ల ముందు నిలిపినా.. రోడ్డు పక్కన పార్కింగ్ చేసినా కొట్టేస్తున్న వైనం
- ఆందోళనలో వాహనాల యజమానులు
- చోరీ చేసిన బైక్‌లపై తిరుగుతూ స్నాచింగ్‌లు, దొంగతనాలు!

విశాలాంధ్ర-విజయవాడ క్రైం : తాడిగడపకు చెందిన ఓ యువకుడు తన స్నేహితుడితో కలిసి అక్టోబర్ 19వ తేదీ రాత్రి నగరంలోని ఒక హాలులో సినిమాకు వెళ్లాడు. అనంతరం మాచవరం ప్రాంతంలోని తన స్నేహితుడి ఇంటికి వెళ్లి బైక్ అక్కడ పెట్టి నిద్రపోయాడు. ఉదయం లేచి చూసే సరికే బైక్ కనిపించలేదు. అదే విధంగా మరో యువకుడు అక్టోబర్ 9వ తేదీన మొగల్రాజపురంలోని వైన్ కార్నర్ వద్ద బైక్ పార్కింగ్ చేసి పక్కకు వెళ్లాడు. అతను కొద్దిసేపటి తర్వాత వచ్చి చూస్తే బైక్ కనిపించలేదు... ఇలా నగరంలో ఇంటి ముందు నిలిపినా.. రోడ్డు పక్కన పార్కింగ్ చేసినా... ద్విచక్ర వాహనాలకు రక్షణ కరువైంది. కేవలం అక్టోబర్ నెలలోనే 30కి పైగా బైక్‌లు నగరంలో చోరీకి గురయ్యాయి. దీంతో వాహన యజమానులు బండి బయట పెట్టేందుకు బెంబేలెత్తిపోతున్నారు.

బైక్ చోరీల వివరాలు ఇలా...

అక్టోబర్ నెలలో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ ద్విచక్రవాహనాలు బాగానే చోరీకి గురయ్యాయి. కొన్ని స్టేషన్ల పరిధిలో ఏడు వరకు బైక్ దొంగతనాలు నమోదయ్యాయి. అయితే, బైక్ చోరీల గురించి కొందరు వాహన యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని తెలిసింది. అక్టోబర్ నెలలో నగరంలోని భవానీపురం స్టేషన్ పరిధిలో ఏడు బైక్‌లు చోరీకి గురయ్యాయి. కొత్తపేట స్టేషన్ పరిధిలో ఐదు, పటమట స్టేషన్ పరిధిలో నాలుగు, మాచవరం స్టేషన్ పరిధిలో మూడు, కృష్ణలంక స్టేషన్ పరిధిలో రెండు, గవర్నర్‌పేట స్టేషన్ పరిధిలో ఒకటి చొప్పున బైక్‌లు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. వీటితోపాటు సత్యపారాయణపురం, వన్‌టౌన్, నున్న రూరల్(పాయకాపురం) స్టేషన్ల పరిధిలోనూ బైక్‌లు చోరీకి గురైనప్పటికీ పోలీసులకు ఫిర్యాదులు అందలేదని తెలుస్తోంది. వాస్తవానికి బైక్ చోరీపై ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేయకుండా, వెదికేందుకు కొంత సమయం తీసుకుంటారు. అందువల్ల బైక్ యజమానులు స్టేషన్‌కు వెళ్లినా ప్రయోజనం ఉండదనే భావనతో ఫిర్యాదు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

చోరీ చేసిన బైక్‌లతో స్నాచింగ్‌లు... దొంగతనాలు

దుండగులు చోరీలు చేసిన బైక్‌లపై నగరంలో అర్ధరాత్రిళ్లు చక్కర్లు కొడుతూ సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఒంటరిగా రోడ్లపై వెళ్లేవారి నుంచి డబ్బులు లాక్కుని పారిపోతున్నారు. కొద్దికాలం కిందట చోరీ చేసిన బైక్‌పై వెళుతున్న దుండగులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కానిస్టేబుల్‌ను ఢీకొట్టి దూసుకువెళ్లారు. దీంతో కానిస్టేబుల్‌కు కాలు విరిగింది. అదేవిధంగా సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వర్క్‌షాప్‌లో చోరీ చేసిన దొంగలు అంతకుముందే చోరీ చేసిన స్కూటీని వదిలి వెళ్లారు. ఇలా నగరంలో చోరీ చేసిన బైక్‌లను మళ్లీ దొంగతనాల కోసం వినియోగిస్తుండటంతో పాటు కొన్నిసార్లు తాము తప్పించుకునేందుకు వాహనాలను వదిలివెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీసులు వాహనాల చోరీపై నిఘా పెట్టి దొంగల ఆట కట్టించాల్సిన అవసరం ఉంది.

హస్తకళల ప్రాచుర్యానికి క్రాఫ్ట్ బజారు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భారతీయ సాంస్కృతి, సాంప్రదాయలకు ప్రతి రూపాలైన ప్రాచీన హస్త కళలకు ప్రాచుర్యం కల్పించేందుకు క్రాఫ్ట్ బజార్లు నిర్వహించి హస్త కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి కే.సునీత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళాల అభివృద్ధి సంస్థ, కేంద్ర జౌళి శాఖ డెవలప్‌మెంట్ కమీషనర్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పిన్నమనేని పాలిక్లిక్ రోడ్డులోని సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి హస్త కళాల ప్రదర్శన లేపాక్షి క్రాఫ్ట్ బజార్-2023ను బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్ధన్, వీ.శ్రీనివాసరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన హస్త కళాకారులు వారి కళా నైపుణ్యంతో ప్రజలను ఆకర్షించేలా అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది క్రాఫ్ట్ బజార్ల నిర్వహణకు బడ్జెట్‌లో రూ.5 కోట్లు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని 16 రాష్ట్రాలకు చెందిన 105 స్టాల్స్ ద్వారా హస్త కళారూపాలను ప్రదర్శిస్తున్నారన్నారు. ఏటికొప్పాక, నిర్మల్ బొమ్మలు, ఏపీ ఉడ్ కార్వింగ్స్ బంజారా క్రోచెట్ లేస్, హైదరాబాద్ పెరల్స్, మెటల్ కాస్టింగ్స్, బొబ్బిలి వీణ, కలంకారి పెయింటింగ్స్ జ్యూట్ బ్యాగ్స్, రోజ్ ఉడ్ కార్వింగ్స్, తంజావూర్ పెయింటింగ్స్, డైమండ్ ఫోటోస్, ఉలన్ కార్పెట్స్, మంగళగిరి, పోచంపల్లి వెంకటగిరి, గద్వాల్, సిద్దిపేట్, నారాయణ్‌పేట్, చీరాల కలంకారి బాటిక్ ప్రింటింగ్, బెంగాలి కాటన్, కాశ్మీరి సిల్క్, కోసా సిల్క్, మధురై లక్నో చికన్ వర్క్, నారాయణవరం గాగ్రా చోళి, కాటన్ ప్రింటెడ్ సంబల్ పూర్ వంటి హస్త కళా రూపాలు సందర్శకులకు కనువిందు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్త కళల అభివృద్ధి సంస్థ ఎండీ బాలసుబ్రమణ్యం రెడ్డి, చైర్మన్ విజయలక్ష్మి హస్త కళల అభివృద్ధి సంస్థ ఏడీ విశ్వ, లేపాక్షి ఒఎస్‌డీ లక్ష్మీనాథ్, మేనేజర్ సురేష్, హ్యాండిక్రాఫ్ట్ ప్రమోషనల్ ఆఫీసర్ సువర్చల, ఎంఎం శ్రీధరాచారి పాల్గొన్నారు.

సీపీ కార్యాయలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు గురువారం జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా జెండాను ఆవిష్కరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. భారతదేశం స్వాతంత్ర్యవ సాధించాక ఏర్పడిన తొలి భాషాప్రయుక్త రాష్ట్రమన్నారు. తెలుగు బాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణ్యాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఏడీసీపీ సిహెచ్.లక్ష్మీపతి, సిఎస్‌బీ ఏసీపీ కె.వి.వి.ఎస్.వి ప్రసాద్, సీసీఆర్‌బీ ఏసీపీ వెంకటేశ్వరరావు, ఏవో రంగా రావు, హెడ్ క్వార్టర్ ఏసీపీ చెంచిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ ర్యాలీలో వైసీపీ కార్పొరేటర్ భర్త చేతివాటం

- రూ.20వేలు కొట్టేసిన గజదొంగ గోదావరి బాబు - పట్టుకుని దేహశుద్ధి చేసిన టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): టీడీపీ ర్యాలీలో వైసీపీ కార్పొరేటర్ భర్త గోదావరి బాబు చేతివాటం చేశాడు. చంద్రబాబు జైలు నుండి విడుదలై వస్తున్న సమయంలో బెంజీ సర్కిల్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో అక్కడిక్కడికి చేరుకున్నారు. జనసమూహంలో జేబు దొంగలు హల్‌చల్ చేశారు. టీడీపీ కార్యకర్తల జేబులో ఫోన్, డబ్బులు కోటేస్తూ విజయవాడ వైసీపీ కార్పొరేటర్ భర్త గోదావరి బాబు చిక్కాడు. గొదవారిబాబు పారిపోయేందుకు ప్రయత్నం చేశాడు. టీడీపీ శ్రేణులు గోదావరి బాబును దేహశుద్ధి చేశారు. అక్కడే ఉన్న కృష్ణలంక సీఐ దుర్గారావు అతని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఏలాంటి ఫిర్యాదు రాకపోవడంతో విడిచిపెట్టారు. ఫిర్యాదు వస్తే మళ్లి అదుపులోకి తీసుకుని విచారిస్తామని సీఐ తెలిపారు.

పొట్టి శ్రీరాములను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలి : రైల్వే ఎస్పీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రం ఏర్పాటుకు కొరకు ప్రాణత్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటు రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ (ఐపీఎస్) పిలుపునిచ్చారు. 68వ రాష్ట్రఅవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం రైల్వే ఎస్పీ కార్యాలయం లో ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి ప్రతి నిధిగా మొట్టమొదటి సారిగా బాషా ప్రయుక్త రాష్ట్రలకు నాంది పలికి 58 రోజులు అమరణ నిరాహర దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమర జీవిగా నిలిచారన్నారు. 1956 నవంబర్ 1న తెలంగాణ రాష్ట్రంలో విలీనం అవ్వడంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినది దేశంలో తొలి భాషా ప్రయోక్త రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని అప్పటినుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఎస్పి నాగరాజు రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ యు బంగారు రాజు,జి.ఆర్.పి సి.ఐ పి శ్రీనివాస్,ఆర్‌సిఆర్‌బి సిఐ ప్రసాద్,ఆర్ఐ సురేష్, ఆఫీస్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

26న అంబేద్కర్ స్మృతివనం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భారతీయ బహు శాస్త్రజ్ఞుడు, మానవ హక్కుల విజేత, భారత రాజ్యాంగ నిర్మాతయిన బీఆర్.అంబేద్కర్‌కు అంకితం చేసిన ఒక స్మారక చిహనాన్ని నవంబర్ 26న బీఆర్ అంబేద్కర్‌కు స్మృతివనం ప్రారంభించనున్నట్లు మున్సిపల్ శాఖా స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి తెలిపారు. మున్సిపల్ శాఖా స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుధవారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు రూ.400 కోట్లుతో నిర్మించే అతిపెద్ద విగ్రహ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. విగ్రహానికి రంగులతో తుది మెరుగులు దిద్దాల్సి ఉందని, విగ్రహం కింది భాగంలో నాగులు ఏసీ హాల్స్ నిర్మిస్తున్నామని ఒక హాల్లో డా.బీఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రకు చెందిన చిత్రాలను ప్రదర్శించేలా మిని థియేటర్, మిగిలిన మూడు హాల్స్‌లో అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలు, వస్తువులను ప్రదర్శించేలా మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుండే కాకుండా దేశ వ్యాప్తంగా సందర్శకులు అంబేద్కర్ విగ్రహ స్మృతి వనాన్ని సందర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతిరోజూ వేలాది మంది పర్యాటకులతో అతిపెద్ద పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుకునే విదంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నవంబర్26న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

భూమిలో మద్యం డంప్

అనాసాగరంలో మహిళ దాచినట్లు గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): భూమిలో భారీ మద్యం డంప్ కనిపించడంతో నందిగామ పోలీసులు అవాక్కయ్యారు. గురువారం భారీ మద్యం డంప్‌ను నందిగామ పోలీసులు అనాసాగరంలో మహిళ దాచినట్లు గుర్తించారు. దాన్ని తెలంగాణా నుంచి అక్రమంగా ఏపీకి తరలించి భూమిలో దాచిపెట్టి అమ్మకాలు చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అనాసాగరంలో బెరేతుల నాగమణి అనే మహిళా నిర్మాష్య ప్రాంతంలోని భూమిలో సొరంగంలా ఏర్పాటు చేసి తెలంగాణా మద్యం దాచిపెట్టింది. సమాచారం తెలుసుకున్న నందిగామ ఏసీపీ జనార్ధననాయుడు, ఆధ్వర్యంలో టౌన్ సీఐ హనీష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ మహిళా చేత భూమిలో దాచిపెట్టిన మద్యం బాటిళ్లను బయటకు తీయించారు. 90 తెలంగాణ బాటిల్స్, 10 ఏపీ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేత

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడుగ్రామ పరిధిలో సహజ మరణం పొందిన గుంజి వీరాస్వామి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం లబ్ధిలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను వారి భార్య గుంజి .సోవమ్మా కి గ్రామ సర్పంచ్ బి జ్యోతిబ్రహ్మం మరియు కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జాన్మియా బుధవారం అందజేశారు.

CHANGE OF NAME

I **BANDI RAVI CHANDRA SEKHAR** (NEW NAME) previously called as **BANDI RAVI CHANDRA SEKHARA RAO** (OLD NAME) son of BANDI MADHAVA RAO Resident of Flat NO. G1, block-A, SLV Amaravathi Grand Gunadala Vijayawada NTR District AP. have changed my name to **BANDI RAVI CHANDRA SEKHAR** (NEW NAME). Henceforth I will be known as **BANDI RAVI CHANDRA SEKHAR** for all purposes.

ప్రకటన

నా క్లయింట్ అయిన తిపిర్నేని హరినాథ్, తండ్రి తిపిర్నేని గురవయ్య, నివాసం కానూరు, కృష్ణాజిల్లా వారినుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్ వారికి సంబంధించిన స్థిరాస్థి పత్రాలు ఒక సంచిలో పెట్టుకొని ది. **29-10-2023**వ తేదీన కానూరులోని వారి ఇంటినుండి ఉ॥ **10.00**గం॥ల సమయంలో కామయ్యతోపు సెంటరునకు జిరాక్స్ తీసుకొను నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యంలో సదరు స్థిరాస్థి ఒరిజినల్ దస్తావేజు కవరు పోయినది. స్థిరాస్థి వివరాలు విక్రయ దస్తావేజు నెం. **4508/1981** అను ఒరిజినల్ దస్తావేజు పోయినది. ఎవరికైననూ సదరు దస్తావేజు కలిగిన సంచి దొరికినచో ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయ కోరుచున్నాము.

V. Udaya Bhanu, B.L., J.D.C.,
Advocate & Notary,
D.No.40-9-54, Kala Nagar,
Vijayawada- 520 010.
విజయవాడ, తేది : 02-11-2023

రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి అమర జీవి పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు శ్రీరాములు చేసిన సేవలను కొని ఆడారు. స్థానిక గాంధీ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ల. చినసత్యం బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు విగ్రహం త్వరలో తీసుకొస్తున్నామని ,త్వరలోనే ప్రతిష్ట కూడా చేయడం జరుగుతుందని, అందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రస రమ్యం చిత్ర గీతాల గానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రోతలను పరవశింప చేస్తూ రసరమ్యంగా సాగింది. గాయనీ గాయకులుగా స్వాతి, వి కామేశ్వరి, షబనా, శ్రావణి, సుధారాణి, దుర్గా నాగమణి, దేవిడ్ రాజు, శ్యాంప్రసాద్, డిటి సాయిబాబు, వెంకట్, ఆనంద్, సాంబశివరావు, సుదర్శన రాజు, డానియల్ తదితరులు నాటి నేటి మేటి చిత్రాలలోని ఆణిముత్యాలైన పలు పాటలను హృద్యంగా పాడి వినిపించారు. పర్యవేక్షణ చింతకాయల చిట్టిబాబు చేశారు. అతిధులుగా గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, బివి వీరభద్రరావు, డాక్టర్ మారుతి ప్రసన్న తదితరులు హాజరై గాయనీ గాయకులను అభినందిస్తూ ప్రసంగించారు.

3న ఎ.కొండూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఎ.కొండూరు : ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 3న మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులోఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేవీఎస్. రవికాంత్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణ నిధి పాల్గొని అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, అనధికారులు, ఎంపీటీసీలు,సర్పంచులు, పిఎసిఎస్ అధ్యక్షులు, పంచాయితీ, సచివాలయ కార్యదర్శులు తప్పకుండా పాల్గొని వారి శాఖలకు సంబంధించిన నివేదికను సమావేశంలో చర్చించటానికి తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. సమావేశానికి గైర్హా హాజరైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో రవికాంత్ తెలిపారు.

In the Court of the Hon'ble V Addl Junior Civil Judge at Vijayawada
E.A.No.27/2023 in E.A.No.34/2021 in E.P.No.265/2019 in O.S.No.1023/2018

Between :
Kampa Venkata Ramana & Other - **Claim Petitioners**
And
Dasi Lakshmi & others - **Respondents**

Notice to 3rd Respondant :-
K. Ramesh Babu, S/o. Veeraiah, Hindu aged about 42 years, R/o. D.No : 42-26-16, Mathews Street, Ajith Singh Nagar Colony, Vijayawada, NTR District.

As per the orders of the Hon'ble Court **Dt : 20-10-2023** for Issuance of service of notice to the 3rd Respondant through the substituent service of summons by way of paper publication, accordingly through this paper publication it is inform to the 3rd Respondant that he shall appeal befor the said Hon'ble court on **14-11-2023 at 10-30AM** either directly (personally) or through agents or representatives, in case of failing which to do so that the Hon'ble court will pass an orders against you in accordance with law.
(By the Order of Court)

CH. Gopala Rao, Advocate,
3-14, Venugopala Swamy Temple Street,
Guntupalli, Vijayawada.
cell : 9849013899
Vijayawada, Dt : 01-11-23

పీపుల్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
డోర్ నెం.33-12-9, 1వ అంతస్థు, బోయపాటి వారివీధి, సీతారాంపురం, విజయవాడ-2. ఫోన్స్ : 0866-2436989 /2437989

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియచేయుట ఏమనగా మా సొసైటీ ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణములు తీసుకున్నవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. అందువలను ఇదే ఆఖరి నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు ది. **28-11-2023**.మంగళవారం మధ్యాహ్నం **2.00** గం.లకు మా కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది. **28-11-2023** మధ్యాహ్నం **12.00** గం.ల లోపు రూ.**10,000/-** లు ధరావత్తుగా చెల్లించవలయును, ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ సొసైటీ వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసిన బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ నోటీసు వర్తిస్తుంది.

క్రమ సంఖ్య	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	తూకం మొత్తం గ్రాములలో
1	జిఎ-1000-02	బొర్రు శ్రీ సాయి చైతన్య, S/o.బొర్రు శ్రీనివాసరావు, డో.నెం.32-40-144/ఎ, కార్మిక నగర్, అంజనేయ దేవాలయం, మాచవరం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520004	5.2 గ్రా
2	జిఎ-1000-08	అమ్మనమంచి సూర్య పవన్ కుమార్ శర్మ, C/o.అమ్మనమంచి నాగేశ్వర రవి కుమార్ శర్మ, డో.నెం.23-25-2, సన్నిధానం వారి వీధి, సత్యనారాయణపురం, మహాలక్ష్మి టవర్స్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520011	18.7 గ్రా
3	జిఎ-1000-09	అమ్మనమంచి సూర్య పవన్ కుమార్ శర్మ, C/o.అమ్మనమంచి నాగేశ్వర రవి కుమార్ శర్మ, డో.నెం.23-25-2, సన్నిధానం వారి వీధి, సత్యనారాయణపురం, మహాలక్ష్మి టవర్స్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520011	15.9 గ్రా
4	జిఎ-1000-11	అమ్మనమంచి సూర్య పవన్ కుమార్ శర్మ, C/o.అమ్మనమంచి నాగేశ్వర రవి కుమార్ శర్మ, డో.నెం.23-25-2, సన్నిధానం వారి వీధి, సత్యనారాయణపురం, మహాలక్ష్మి టవర్స్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520011	24.75 గ్రా
5	జిఎ-1002-08	బొర్రు గోపిరాజు, S/o.వెంకటేశ్వరమ్మ, పోరంపూడి రోడ్, పెందుర్రు పోస్ట్, రామన్న మోడి మూలపర్రు, పెందుర్రు, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521324	4.3 గ్రా
6	జిహెచ్-1000-411	యర్రగుంట్ల నీలాంజలి, W/o.యర్రగుంట్ల హర్షవర్ధనరావు, డో.నెం.2-36, హరిజనవాడ, వెదురుపావులూరు, ముస్తాబాద్, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521107	5.8 గ్రా
7	జిఎల్-1000-1588	బొర్రు శ్రీ సాయి చైతన్య, S/o.బొర్రు శ్రీనివాసరావు, డో.నెం.32-40-144/ఎ, కార్మిక నగర్, అంజనేయ దేవాలయం, మాచవరం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520004	3.6 గ్రా
8	జిఎల్-1000-1590	అమ్మనమంచి సూర్య పవన్ కుమార్ శర్మ, C/o.అమ్మనమంచి నాగేశ్వర రవి కుమార్ శర్మ, డో.నెం.23-25-2, సన్నిధానం వారి వీధి, సత్యనారాయణపురం, మహాలక్ష్మి టవర్స్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520011	2.95 గ్రా
9	జియమ్-1000-81	కరణం అజయ్, S/o.కరణం వెంకటేశ్వరరావు, డో.నెం.41-20/5-62, కల్పనాప్రింట్స్ రోడ్ క్రాస్, కృష్ణలంక, విజయవాడ (అర్బన్), కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520013	36.9 గ్రా

తేది : 01-11-2023 ప్రదేశం : విజయవాడ
సం/- ఎ.ఎల్లారావు, చైర్మన్, పీపుల్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, విజయవాడ.

యువతుల కోసం 'ప్లాటినమ్ ఎవారా' సమకాలీన ఆభరణాలు

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : మహిళల కోసం ప్లాటినం ఎవరా సమకాలీన ఆభరణాలు అందుబాటులో సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.పీజీఐ ఇండియా ప్లాటినం ఎవరా మహిళల సంతోషం కోసం కొత్త సేకరణను ప్రారంభించిందన్నారు. ఈ డిజైన్లు క్లాసిక్ ఎత్నిక్ లుక్తో పాటు మరింత ఫార్మల్ కాక్టెయిల్ వేషధారణ రెండింటినీ ఎలివేట్ చేస్తాయన్నారు. ఈ విధంగా అరుదైన, విలువైనదిగా 'ప్లాటినమ్'ను గుర్తించవచ్చున్నారు.95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుంచి రూపొందించబడిందన్నారు. ఇది భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయన్నారు.

నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్ లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరంవలె 2023 సంవత్సరానికిగానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించింది. మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ నెల 5వ తేదీన మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైందనీ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు-రష్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. నేచురల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారింది. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అవార్డు వేదికపైనే జరుపుకున్నారన్నారు. ఉత్తమ యాంకర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేల్ ఫేస్ వంటి అవార్డులతో పాటు మరిన్ని అవార్డులతో నటీనటులను సత్కరించింది జీ తెలుగు. సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటీనటులతోపాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరింత కళను జోడించారు. నవంబర్ 5న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ కుటుంబం అవార్డ్స్ పార్ట్-2లో నైట్ ఆఫ్ గ్లిట్జ్ అండ్ గ్లామర్ ను సెలబ్రేట్ చేసుకుంది. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాన్యావర్ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : బ్రాండ్ మాన్యావర్ తమ బ్రాండ్ అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, "భారతదేశంలో పండుగ సీజన్ లో పురుషులు వేసుకునే దుస్తులు అనగానే గుర్తొచ్చే వన్ అండ్ ఓన్లీ పేరు మాన్యావర్ అన్నారు. ఈ భాగస్వామ్యం నాకు చాలా ప్రత్యేకమైనదన్నారు. మాన్యవర్లో స్టైల్ స్టేట్మెంట్ చేయడం కంటే మెరుగైన మార్గం ఏమిటి అని అన్నారు ఆయనవేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోడీ మాట్లాడుతూ"రామ్ చరణ్ను మాన్యావర్ కుటుంబానికి స్వాగతించడం మాకు గౌరవంగా ఉందన్నారు. భారతదేశ ప్రేక్షకుల్లో ఆయనకున్న క్రేజ్, చరిష్మా, ఆకర్షణ మరియు గ్లోబల్ అప్పీల్ మాన్యావర్ డ్రెస్సింగ్ యొక్క దృష్టితో సంపూర్ణంగా సరిపోతాయి. రామ్ చరణ్, మా ప్రేక్షకులతో నిష్కళంకమైన అనుబంధాన్ని కలిగి ఉంటాడని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

ఏపీ సీఎం జగన్ యోనెక్స్-సన్‌రైజ్ బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం

- ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక దండమూడి రాజగోపాల్ రావు ఇండోర్ స్టేడియంలో 2వ ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవాడలో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి దాదాపు 2,200 మంది క్రీడాకారులు పాల్గొంటారు. మొదటి నాలుగు రోజులు క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆ తర్వాత నవంబర్ 5 నుంచి 8 వరకు మెయిన్ డ్రా మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్తంగా దండమూడి రాజగోపాల్ రావు మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీలో మూడు వేదికలలో టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం నిర్వాహకులు సజ్జల రామకృష్ణారెడ్డికి క్రీడాకారులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలు, ఆటలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.రాష్ట్రానికి చెందిన పలువురు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చారని తెలిపారు. అలాగే అంతర్జాతీయ పతక విజేతలకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు, ఉద్యోగాలు కల్పిస్తోందని తెలిపారు.ఇంకా రాష్ట్ర క్రీడల పండుగ 'ఆడుదాం ఆంధ్ర' గురించి తెలియజేసి నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా క్రీడా సంఘాలు కాకుండా ప్రభుత్వం క్రీడోత్సవాలను నిర్వహించబోతోందని తెలిపారు.ఇదిలా ఉండగా, నిరంతరంగా టోర్నీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల ప్రతిభను వెలికితీయవచ్చని సూచించారు. రానున్న రోజుల్లో క్రీడలు, ఆటల్లో రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలుస్తుందని వివరించారు.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పశ్చిమ ఎమ్మెల్యే వీ శ్రీనివాసరావు, ఏపీబీఏ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, కేడీబీఏ కార్యదర్శి పరసా శ్రీనివాస్, వైఎస్సార్సీపీ విజయవాడ తూర్పు ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, టోర్నమెంట్ మెయిన్ స్పాన్సర్ లలిత జ్యువెలర్స్ చైర్మన్ డాక్టర్ ఎం కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాల పోస్టుల భర్తీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్‌టీఆర్ జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాల పోస్టుల భర్తీ చేయనున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారి జీ.ఉమాదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్, మైలవరం, చిల్లకల్లు, నందిగామ, తిరువూరు పరిధిలో రెండు అంగన్వాడీ కార్యకర్త పోస్టులు, 61 అంగన్ వాడి సహాయకురాలు పోస్టులను రోస్టర్‌ను అనుసరించి భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు 21 ఏళ్ళ నుండి 35 ఏళ్లలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానిక వివాహిత మహిళలు మాత్రమే ధరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉంటుందన్నారు. ఆయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈనెల10వ తేదీలోపు దరఖాస్తులు అందజేయవలసి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు ఐసీడీఎస్ కార్యాలయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

టర్న్‌అరౌండ్ టైమ్ ని ప్రకటించిన ఒప్పో ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్, డ్రాప్ సేవతో 25 వేల పిన్ కోడ్‌లను కవర్ చేస్తూ, భారతదేశం వ్యాప్తంగా తన పరిధిని విస్తరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సాఫ్ట్‌వేర్ సమస్యలు, స్క్రీన్ మరియు బ్యాటరీ రీప్లేస్‌మెంట్, స్పీకర్ డ్యామేజ్ మరియు టచ్‌స్క్రీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్‌ఫోన్ రిపేర్‌లలో 80 శాతం శీఘ్ర 24 గంటల టర్న్ ఎరౌండ్ టైమ్‌కు హామీ ఇచ్చేందుకు ఫైన్ ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉంది.

విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్, భారతదేశంలోని బధిరుల సంస్థలకు విద్య, అవగాహన, సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ప్రత్యేక భారతీయ సంకేత భాష వెర్షన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. విక్స్ కాఫ్ డ్రాప్స్ ప్రతిసారీ ఎటువంటి ఖిచ్ ఖిచ్ లేకుండా భారతీయులు జీవితంలోని క్లిష్టమైన క్షణాలలో మాట్లాడేందుకు ఎలా సహాయపడిందో హైలైట్ చేసే ఐకానిక్ క్యాంపెయిన్‌లతో గుర్తింపు దక్కించుకుంది. ఈ నెల ప్రారంభంలో, విక్స్ కాఫ్ డ్రాప్స్ తన కొత్త విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ఆవిష్కరించేందుకు క్రికెట్ ఐకాన్ యువరాజ్ సింగ్‌తో చేతులు కలిపి, క్రికెట్ పట్ల మన దేశ ప్రజలకు ఉన్న అపరిమితమైన ఉత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ క్రికెట్ సీజన్‌లో 142 కోట్ల వాయిస్ ఛాంపియన్‌లు తమ జట్టును ఉత్సాహపరిచేందుకు అవకాశాన్ని కల్పించింది.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని రిటైర్డ్ విద్యాశాఖ అధికారి ఉమా . శేశి రెడ్డి అన్నారు .ఆయన బుధవారం నాడు పెనుగొలను శాఖ గ్రంధాలయంలో ఏర్పాటుచేసిన పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేపింది. ఆంధ్ర కాంగ్రెసు కమిటీ మాత్రం దీక్షను సమర్థించలేదు. ప్రజలు మాత్రం శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు జరిపారు. ప్రభుత్వం మాత్రం రాష్ట్రం ఏర్పాటు దిశగా విస్పష్ట ప్రకటన చెయ్యలేదు. రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా, శ్రీరాములులో మనోధైర్యం మాత్రం మరింత పెరుగుతుండేది. కోస్తా వాళ్ళను మేము నమ్మం, రాజధాని రాయలసీమలోనే పెట్టాలని, లేకపోతే ఆంధ్ర రాష్ట్రమే వద్దని నీలం సంజీవరెడ్డి తదితరులు ఎదురుతిరిగారు. గత్యంతరంలేక కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న బళ్ళారి, బరంపురం, హొస్పేట, తిరువళ్ళూరు లాంటి తెలుగు ప్రాంతాలు కూడా వదులుకొని ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారు అని వివరించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి సిహెచ్ వెంకటనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి శ్రీ సాయి బాబా సమితి అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ని ఈ రోజు స్మరించుకోవడం మన అందరి అదృష్టం అని ఆయన జీవిత విశేషాలును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు యం. రంగమ్మ , గ్రామ పెద్దలు, విద్యార్థులు గ్రంధాలయ అధికారిని శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా జలాల గెజిట్‌తో రాష్ట్రానికి అన్యాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కృష్ణా జలాలపై కేంద్రం పునఃసమీక్ష రెండు రాష్ట్రాల జల వివాదాలను మళ్ళీ కొత్తగా కేటాయింపులకు వీలు కల్పిస్తూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారాలు కట్టబెడుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వలన ఆంధ్రప్రదేశ్‌కు మన రైతాంగానికి శరాఘాతంగా మారుతుందని అలాగేకృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును విజయవాడలో ఏర్పాటు చేయాలని కేంద్రానికి జై ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ ఫోరం(జేడీఎఫ్)అధ్యక్షుడు డాక్టర్ తరుణ్ కాకాని విజ్ఞప్తి చేశారు.నవంబర్ 1ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జై ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ ఫోరం అధ్వర్యంలో ఏపి-తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల విభజన-కెఆర్ఎంబి విజయవాడలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ముందుగా కాకాని వెంకటరత్నం, అమరజీవి పొట్టి శ్రీరాములు, పోటోలకు పూలదండలు వేసి నివాళ్ళు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన తరుణ్ కాకాని మాట్లాడుతూ కృష్ణా జలాల పునః పంపిణీ పై తీసుకువచ్చిన గెజిట్ తో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు 1969-72లో జై ఆంధ్ర ఉద్యమంలో కాకాని వెంకటరత్నం ఏపీకి సరైన నీరు,ఇతర వనరుల కోసం పోరాడారన్నారు. బచావత్ ట్రిబ్యునల్ సిఫార్సు మేరకు 500 టీఎంసీల వాటా ఏపీకి తప్పనిసరిగా రావాలన్నారు.ఈ ఏడాది ఇప్పటికే రాయలసీమ, కృష్ణా డెల్టా ప్రాంతాలు ఎండిపోవడంతో ఖరీఫ్ పంట లేక రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలకు నీటి లభ్యత లేకపోవడంతో రబీ సీజన్‌పైనా ప్రభావం పడుతుందన్నారు. అలాగే వైజాగ్‌లో కేఆర్ఎంబీని ఏర్పాటు చేస్తే అది కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్నే కాకుండా ఇతర గోదావరి నది పరీవాహక ప్రాంతాన్ని కూడా దాటి వెళ్ళుతుందని దాంతో పలు ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందన్నారు.అలాగే శ్రీశైలం జలాలపై రాయలసీమ, ప్రాంతాలు కూడా దీని వల్ల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కృష్ణా బేసిన్‌లో 30 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి సాగులో ఉందన్నారు. కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు విశాఖలో ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని విశాఖ ప్రాంతానికి కృష్ణా నదితో ఎటువంటి సంబంధం లేని ప్రాంతమన్నారు.తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థుల మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కృష్ణాజిల్లాల పంపిణీ పై తాజా గెజిట్ తో ఆంధ్ర ప్రాంతంలో నీటి ఎద్దడి నెలకొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ ను వెనక్కి తీసుకోవాలని లేదంటే తమ ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం భాజపా అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణంకు కృష్ణా జలాల పంపిణీ పై తీసుకువచ్చిన గెజిట్ ను వెనక్కి తీసుకోవాలని కేంద్రానికి వినతిపత్రం అందజేయాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందని పంటలకు నీరంబక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై పునర్ ఆలోచించాల్సిందిగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ద్వారా కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా కోరుతామన్నారు. పలువురు వక్తలు, ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆఫ్ ఇరిగేషన్ నిపుణులు ఎంవీకే రావు,అమరావతి పరిరక్షణ సమితి నాయకులు మల్లికార్జునరావు, జొన్నలగడ్డ రామారావు, జేడీఎఫ్ సెక్రటరీ మేడా శ్రీనివాస్,అవధానుల హరి,టాటా సేవా కుమార్, బేతు రామ్మోహన్, పెళ్లకూరు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితప్పని సరిగా చేయాలి : ఏఓ తేజశ్రీ

విశాలాంధ్ర-గన్నవరం : పంట వేసే ముందు వితన శుద్ధి తప్పనిసరిగా చెయ్యాలని ఏ ఓ తేజశ్రీ అన్నారు.గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో వరి ,మినుము, వేరుశనగ పంటనుజిల్లా అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కి పొడతెగులు మునుగాయ ఆశించిందని,ప్రాఫికనిజోల్ స్ప్రే చెయ్యాలి అలాగే దోమ వ్యాపించిందని .నివారణ కు తాయోమిక్స్మ అత్తర్ పిచికారీ చెయ్యాలి మినుము, వేరుశనగ పంట వేసేటప్పుడు విత్తనసుద్ధి చేయటం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని సూచించారు .రైతులు కొన్ని పెద్దలు పాటించాలని 80 కేజీల పెంటపొగు 20 కె జీలా వేపపిండి కలిపి మొక్కపై చల్లాలి తేమ ఉన్న సమయంలో చెయ్యాలి ఈ సమావేశంలో జిల్లా డి ఆర్,సి కె జ్యోతి రమణ గన్నవరం ఏ ఓ తేజశ్రీ, కె శ్రీనివాసరావు కె పద్మ రైతులు పాల్గొన్నారు.

తెలుగు భాష, సంస్కృతికి ప్రత్యేక స్థానం కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సర్వోదయ ట్రస్ట్ అధ్వర్యంలో నగరంలోని స్థానిక బందరు లాకులు సమీపంలో ఉన్న స్వాతంత్ర్య సమర యోధుల భవనంలో జరిగిన కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నూలుదండ వేసి నివాళులర్పించారు. సయ్యద్ అప్పలస్వామి కళాశాల పూర్వ ప్రధాన అధ్యాపకులు పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ వలన ఆంధ్ర రాష్ట్రం సాధించుకోవటం, తద్వారా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు జరిగిందన్నారు. నేడు తెలుగు భాష, సంస్కృతికి సముచిత స్థానం లేకపోవటం బాధాకరమని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రంతో పాటు తెలుగు మాతృ భాష మాట్లాడే వాళ్ళు దేశ విదేశాల్లో ఉన్నారని గుర్తు చేశారు. సభలో సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, సాహితీవేత్త గోళ్ళ నారాయణరావు, వృద్ధుల సంఘం అధ్యక్షులు వేమూరు బాబురావు, రాంపిళ్ళ జయప్రకాష్, నేమాని కామేశ్వరి, మీసాల ఏడుకొండలు మాట్లాడుతూ మాతృ భాష , రాష్ట్ర అభివృద్ధి గురించి ప్రసంగించారు.

అమరజీవి త్యాగాలను స్మరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటు రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 68వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి ప్రతి నిధిగా మొట్టమొదటి సారిగా బాషా ప్రయుక్త రాష్ట్రలకు నాంది పలికి 58 రోజుల పాటు అమరణ నిరాహర దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమర జీవిగా నిలిచారన్నారు. ఆయన త్యాగం చిరస్మరణీయమని బాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకు అహర్నిశలు కృషి చేసిన ఆయన ఆకుంటిత దీక్షా పట్టుదలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలుగు వారందరిని ఒకే తాటి క్రిందకు తీసుకు రావాలనే తపనతో ఎంతో మంది మహనీయులు ఉద్యమాలు చేసిన మహా యజ్ఞంలో ప్రముఖ గాంధేయవాది పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసారన్నారు. పాలన సౌలభ్యం కోసం జిల్లాల వికేంద్రీకరణ అనంతరం ఏర్పడిన ఎన్‌టీఆర్ జిల్లా అభివృద్ధిలో అధికారులు సిబ్బంది మరింత సమన్వయంతో పనిచేసి అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వోఎస్‌వీ.నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, కలెక్టరేట్ సూరింటెండెంట్లు సీహెచ్ దుర్గాప్రసాద్, ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవాలి

నవంబర్ 1వ తేదిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ మెయిన్ ఆఫీస్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న ఆమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే.శకుంతల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. 1956 నవంబర్ 1 నుండి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దేశంలోని తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. ఈ వేడుకల్లో ప్రాజెక్ట్ ఆఫీసర్ రోహిణి, మేనేజర్ బి.శ్రీనివాసరావు, వివిధ శాఖాధిపతులు మరియు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల భర్తీకి టెస్టులకు హాజరు కండి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

జిల్లా కారాగారంలో పొరుగు సేవల ద్వారా భర్తీ చేయనున్న ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని జిల్లా కారాగారంలో డ్రైవర్, స్వీపర్, మేల్ నర్సింగ్, ఆర్డర్లీ ఎలక్ట్రిషన్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు, టెస్టులు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. డ్రైవర్ పోస్టు భర్తీకి ఈ నెల 8వ తేదిన ఉదయం 10.30 గంటలకు గన్నవరం రిజనల్ ట్రెన్స్‌పోర్ట్ కార్యాలయంలో డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వీపర్ పోస్టుకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో వరుస సంఖ్య 1 నుండి 43 వరకు గల అభ్యర్థులు ఈనెల 14న, వరస సంఖ్య 44 నుండి 86 వరకు గల అభ్యర్థులు ఉదయం 9 గంటలకు విజయవాడ జిల్లా జైలు పర్యవేక్షణధికారి కార్యాలయానికి హాజరు కావాలన్నారు. మేల్ నర్సింగ్ ఆర్డర్లీ ఉద్యోగానికి ఈ నెల 17న, ఎలక్ట్రీషన్ పోస్టుకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 18న విజయవాడ జిల్లా జైలు పర్యవేక్షణధికారి కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

ఎన్నో భావాల సజీవ సాక్ష్యం 'ఛాయాచిత్రాలు'

- ఘనంగా ఫోటోజర్నలిజం దినోత్సవ వేడుకలు

- పలువురు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లకు పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): ఎన్నో భావాల సజీవ సాక్ష్యం ' ఛాయాచిత్రం ' అని, ఒక్క ఫోటోతో మనసులోని భావాలను తెలుసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ - ఫోటోగ్రఫీ అకాడమి ఆఫ్ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోజర్నలిజం దినోత్సవ వేడుకలు బుధవారం సాయంత్రం నగరంలోని బాలోత్సవ్ భవన్ నందు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జస్టిస్ మన్మథరావు అవార్డులు పొందిన ఫోటోగ్రాఫర్లకు అవార్డులను, పురస్కారాలను, మెమెంటోలను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనస్సును హత్తుకునే భావాలను చెప్పగలిగేది ఒక్క ఫోటోగ్రఫీ మాత్రమేనని అన్నారు. ఫోటోగ్రఫీలో ఉన్న సృజనత్మకతను వెలికితీయడంతో పాటు వారి ప్రతిభను తెలియచేసే ఉద్దేశంతో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డులను అందచేయడం పట్ల నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఫోటో గ్రఫీ అనేది ఒక తీపిగుర్తు అని, మధుర స్మృతులను తెలియచేస్తుందని అన్నారు. అలాగే ఇక్కడ ఎంతో మంది ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లు తీసిన చిత్రాలను కూడిన ఎగ్జిబిషన్ చూస్తే ఫోటోగ్రాఫర్లు ఎంతో కళాత్మకంగా చిత్రించారని ఈసందర్భంగా వారిని అభినందించారు. ప్రత్యేక అతిధులుగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఒకొక్కసారి మన కళ్ల ముందు ఉన్న అంశాలను మనం చూడలేమని అటువంటిది ఫోటోల ద్వారా ఫోటోగ్రాఫర్లు మనకు చూపిస్తున్నారని అన్నారు. ఫోటోగ్రాఫర్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు ఇతరులకు స్పూర్తి కావాలనే ఉద్దేశ:తో ఫోటోగ్రఫీలో అవార్డులను అందచేయడం అభినందనీయమని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రముఖులు టి.శ్రీనివాసరెడ్డికి సరైన గుర్తింపు రాలేదని అన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా శ్రీనివాసరెడ్డి ప్రతిభను గుర్తించి తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు. అంతర్జాతీయ ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ ఎస్.వి.రామారావు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ముందుగానే ఆలోచించి వారి ఆలోచనలను మనకు ఫోటోల ద్వారా తెలియచేస్తున్నారన్నారు. ఎన్నో భావాలను కెమేరాలో బంధించడంతో పాటు వారి ఆలోచనలు ఇతరులకు తెలియచేసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ఫోటోగ్రాఫర్లు వెయ్యి కళ్లతో చూసి చక్కటి ఫోటోను బంధించి మనకు అందిస్తున్నారని ఈసందర్భంగా వారిని అభినందించారు. ఫోటోగ్రాఫర్లు చిత్రించిన చిత్రాలు కేవలం ప్రదర్శనలకే కాకుండా విద్యా సంస్థలు, ప్రముఖ ప్రాంతాలలో చిత్రాలను ప్రదర్శనగా ఉంచి యువతకు తెలియచేయాలన్నారు. ఈకార్యక్రమానికి జిఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సంస్థ అధినేత గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా, జ్యూరీ సభ్యులు డాక్టర్ జి.నరేంద్ర పాల్గొనగా అంతకుముందు వేదికపైకి అతిధులను నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. ఈసందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేంద్ర రచించిన నేను చూసిన విజయవాడ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరతం పోటో జర్నలిజంలో ప్రతిభ చూపిన ఫోటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు.

18న జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతీయ రైల్వే అనుబంధ సంస్థ అయిన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు పేరుతో ఈనెల 18న విజయవాడ నుండి సికింద్రాబాద్ మీదుగా జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర పేరుతో ఒక టూరిస్ట్ రైలు బయలుదేరుతుందని బుధవారం విజయవాడ ఐఆర్‌సిటిసి ఏరియా మేనేజర్ వి.వై.ప్రసాద్ తెలిపారు. ఈనెల 18న విజయవాడలో బయలుదేరి ఖమ్మం,కాజీపేట,సికింద్రాబాద్ మీదుగా ఉజ్జయిని, ద్వారకా, సోమనాథ్,పూణే,నాసిక్ ఔరంగాబాద్ మీదుగా పర్యాటక ప్రదేశాలను చూపిస్తారన్నారు.తిరిగి ఈనెల 30న తిరిగి వస్తారు, మొత్తం 12 రాత్రులు, 13 రోజులు పగలు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసి సౌకర్యాన్ని వినియోగించుకొవచ్చు అన్నారు. దారి పొడువునా యాత్ర విశేషాలను వివరించేందుకు పీఏ సిస్టమ్స్, సీసీటీవీ కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ,రవాణా సదుపాయాలు కలవన్నారు.దక్షిణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.స్లీపర్ క్లాస్‌కు రూ.21,000,థర్డ్ ఏసీ రూ.32/500-,2వ తరగతి ఏసీ రూ.42/500గా నిర్ణయించామన్నారు.ఇతర వివరాల కోసం http://www.irctctourism.comలో గాని 9701360675, 9281495848లో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-వీరులపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆశయ్య తన సిబ్బందితో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల ఎంపీపీ కోటేరు లక్ష్మి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్యవైశ్యలు, గ్రామ సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పిఏసిఎస్ అధ్యక్షుడు పూల రాంబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి కోకో కబడ్డీ పోటీలకు హరికృష్ణ

విశాలాంధ్ర- పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలోని ముండ్లపాడు జడ్పీహెచ్ స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి చెరుకూరి హరికృష్ణ రాష్ట్రస్థాయి కోకో కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వేల్పుల సుందర్ రావు బుధవారం తెలిపారు. హరికృష్ణ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం.

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం, మరెందరో నాయకుల పోరాట ఫలితంగా ఏర్పాటైంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఈ సందర్భంగా ఆ మహనీయులందరినీ స్మరించుకుంటూ పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పెనుగంచిప్రోలు మండల మండల పార్టీ అధ్యక్షులు మార్కపూడి గాంధి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ భాను ప్రసాద్ , జూనియర్ అసిస్టెంట్ సాయి , పంచాయతీ కార్యదర్శిలు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ రేటింగ్ పొందిన రైల్ నిలయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ భవనం, రైల్ నిలయం, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐ.జీ.బి.సి)ద్వారా ప్రతిష్టాత్మకమైన ఐ.జీ.బి.సి గ్రీన్ ఎగ్జిస్టింగ్ బిల్డింగ్ గోల్డ్ రేటింగ్ పొందింది.ఈ భవనం ఇంతకుముందు గోల్డ్ రేటింగ్ సాధించింది.గోల్డ్ రేటింగ్ కోసం నిర్దేశించిన అన్ని ప్రమాణాలను పాటించినందుకు గోల్డ్ రేటింగ్ తిరిగి పొందటంతో 2023 జులై నుండి మూడేళ్లపాటు చెల్లుబాటు అవుతుంది.ఈ భవనానికి ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ వ్యర్థ నీటి శుద్ధి, వర్షపు నీటి సంరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అనుకూలమైన గార్డెనింగ్ , విద్యుత్ శక్తి ఆదా,ఉత్పత్తి, నివాసితులు సౌకర్యాలు, భవన కార్యకలాపాలు,నిర్వహణ వంటి వివిధ నీటి, సంరక్షణ,పొదుపు చర్యల ద్వారా సాధించింది.ఐ.జీ.బి.సి, భారతీయ రైల్వేల పర్యావరణ డైరెక్టరేట్ మద్దతుతో హరిత భావనలను స్వీకరించడానికి గ్రీన్ రైల్వే స్టేషన్ల రేటింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దీని ద్వారా స్టేషన్ ఆపరేషన్,నిర్వహణ కారణంగా ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తగ్గిస్తుంది.మొత్తం ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, ఇంధన సామర్థ్యం, శిలాజ ఇంధనాల వినియోగం తగ్గడం, వర్జిన్ మెటీరియల్స్‌పై తక్కువ ఆధారపడటం,నివాసితుల ఆరోగ్యం,శ్రేయస్సు వంటి జాతీయ ప్రాధాన్యతలను పరిష్కరించడానికి రేటింగ్ విధానం సహాయపడుతుంది. ఈ రేటింగ్ కోసం నిర్దేశించిన ఆరు ప్రమాణాలు స్థిరమైన స్టేషన్ సౌకర్యం ఆరోగ్యం, పరిశుభ్రత,పారిశుధ్యం,ఇంధన సామర్థ్యం ద్వారా మొత్తం 76 పాయింట్లు పొంది అందువలన రైల్ నిలయం భవనం హరిత పద్ధతుల అమలులో స్థిరత్వాన్ని కొనసాగించింది తద్వారా గోల్డ్ రేటింగ్‌లో తిరిగి పొందగలిగింది.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ఐ.జీ.బి.సి నుండి గోల్డ్ రేటింగ్ పొందడంలో తమ వంతు సహాయాన్ని అందించి హరిత పద్ధతులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు హైదరాబాద్ డివిజన్,దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయ అధికారులను అభినందించారు. పచ్చదనంతో కూడిన పర్యావరణానికి సహకారం నిరంతర ప్రక్రియగా ఉండాలని సిబ్బంది,అధికారులు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. పర్యావరణ పద్ధతుల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, ఇది తదుపరిసారి అత్యధిక రేటింగ్ సాధించడంలో సహాయపడుతుందన్నారు.